క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికై నట్లు ప్రిన్సిపల్ నర్సయ్య బుధవారం తెలిపారు. ఆర్మూర్‌లో ఈ నెల 20న జూనియర్, 25న మినీ జూనియర్ విభాగాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభ కనబర్చి సబ్ జూనియర్ అండర్–14 విభాగంలో ఎం చందు, కె రోహిత్, పి వర్షిత్, ఎం సుశాంత్, మినీ సబ్ జూనియర్ అండర్–13 విభాగంలో యస్ స్నేహిత్, జి ప్రదీప్, బి హర్షిత్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గజ్వేల్‌లో ఈ నెల 28 నుంచి వచ్చే నెల 2 వరకు జరిగే పోటీల్లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, పీఈటీలు అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

పద్మశాలీల మహాసభ కరపత్రాల ఆవిష్కరణ




నిజామాబాద్‌నాగారం: పద్మశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మహాసభకు సంబంధించిన కరపత్రాలను బుధవారం నగరంలోని కోటగల్లీ మార్కెండేయ మందిరంలో పద్మశాలీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి సంఘం 17వ అఖిల భారత పద్మశాలి సంఘం, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహా సభలు మార్చి 9న జరగనున్నాయని, సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి తర్ప అధ్యక్షులు, పద్మశాలి నాయకులు దోర్నాల రాజు , భీమర్తి రవి, కోడూరు స్వామి, గుండెల్లి కృష్ణ, భీమర్తి సురేందర్, ఉడుత సత్యనారాయణ, చోటి భూమేశ్వర్, కస్తూరి గంగరాజు, సురుకుట్ల విజయకుమార్ తదితరులున్నారు.

చిన్నారుల స్వచ్ఛభారత్



మోపాల్:మండలకేంద్రంలోని చిన్నారులు ప్రభుత్వ పాఠశాల, గ్రామపంచాయతీ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అంతకుముందు చిన్నారులందరూ కలిసి యోగా, ధ్యానం చేశారు. పారిశుధ్య కార్మికులకు గౌరవిస్తూ వారికి సహకరించారు.

పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బుధవారం పరామర్శించారు. సిరికొండలో సొసైటీ మాజీ చైర్మన్ రాజపండరి, హుస్సేన్‌నగర్‌లో మోతె చిన్నారెడ్డిని, గడ్కోల్‌లో కుంట గంగారెడ్డిని ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు దువ్వూరి సంతోష్‌రెడ్డి, సురేందర్, భూషణ్‌రెడ్డి, రఘువాస్, అన్సర్, సాయిచరణ్, గంగాదాసు, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.



చంద్రమౌళీశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు



సిర్‌పూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



ధర్పల్లిలో పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు



డిచ్‌పల్లి: వేములవాడకు బయలుదేరుతున్న శివస్వాములు

శంభో.. శివ శంభో..

- శైవ క్షేత్రాలకు పోటెత్తారు
- ఉపవాసాలు, జాగరణలు చేసి శివుడ్ని కొలిచిన భక్తులు
- విశేషంగా అభిషేకాలు, పూజలు

సాక్షి నెట్ వర్క్ : మహాశివరాత్రి సందర్భంగా బుధవారం శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాలు శివనామస్మరణతో మార్మోమోగాయి. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివలింగానికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, నిర్వహించే భక్తులతో ఆలయాలు సందడిగా మారాయి.భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు జాగరణ చేస్తూ శివనామస్మరణతో గడిపారు.



లొంక పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు



శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ఎండోమెంట్ సహాయ కమిషనర్ శ్రీరాంరవీందర్



మల్లారం గుట్ట శివాలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



బాడ్సి శివాలయంలో పూజలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



లొంక గర్భాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దంపతులు



లొంకలో శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న ఆర్మూర్ కోర్టు జడ్జీలు



పుట్టకు ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) ఉమా మహేశ్వరాలయంలో భక్తుల పూజలు



వారాహిమాత ఆలయంలో ..



కలిగోట్ శ్రీ పుట్ట శివాలయంలో దర్శనానికి క్యూకట్టిన భక్తులు



నీలకంఠేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



శంభుని గుడిలో పాలాభిషేకం చేస్తున్న భక్తులు



నందిగుట్టలో నందిశ్వరుడికి పూజలు చేస్తున్న భక్తులు

పెద్దమ్మ వాగులో ధ్వంసమైన కాజ్‌వే

- ఇబ్బందులు పడుతున్న రైతులు
- అధికారులు స్పందించాలని వినతి

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలోని పెద్దమ్మ వాగులో నిర్మించిన కాజ్‌వే గతంలో కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. ఈ వాగుపై రైతులందరు తలా కొంత మొత్తాన్ని జమా చేసుకుని సుమారు రూ. 5లక్షల వ్యయంతో కాజ్‌వేను నిర్మించుకున్నారు. కాజ్‌వే పూర్తిగా ధ్వంసకావడంతో వాగుకు అటువైపు వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు పంటల సాగు సమయంలో రెండు కిలోమీటర్ల దూరం నుంచి తిరిగి వచ్చి వెళ్తున్నారు. పంటలకు అవసరమైన ఎరువులు జల్లుకోవడానికి మందులను తరలించుకుపోవడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు జొన్న, మొక్కజొన్న పంటలను వేసుకోగా, ప్రస్తుతం కోత దశలో ఉంది. వ్యవసాయ పంటల వద్దకు కోత కోయడానికి యంత్రాలు రాకపోవడంతో ఇబ్బందులను ఎదురొంటున్నారు. కూరగాయలు పండించిన రైతులు మార్కెట్‌కు తరలించాలంటే అనేక అవస్థలు పడాల్సి వస్తోంది. పడకల్ పెద్ద చెరువు తెగిపోవడంతో కింది భాగంలో ఉన్న పడకల్ పెద్దమ్మ వాగుపై ఉన్న కాజ్‌వే, మనోహరాబాద్ వాగుపై ఉన్న కాజ్‌వేలు ధ్వంసమయ్యాయి. దీంతో రెండు గ్రామాల రైతులు వ్యయ ప్రయాసలను ఎదుర్కొవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి వాగుపై కాజ్‌వే నిర్మించి ఇబ్బందులు తొలగించాలని రైతులు కోరుతున్నారు.



పడకల్‌లో పెద్దమ్మ వాగులో ధ్వంసమైన కాజ్‌వే

వాగు దాటడానికి ఇబ్బందులు పడుతున్నాం



పడకల్ గ్రామ శివారులోని పెద్దమ్మ వాగుపై ఉన్న కాజ్‌వే ధ్వంసం కావడంతో వాగు దాటడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాం. వరి పంటకు మందులు జల్లుకుందామంటే బైక్‌పై యూరియా బస్తాలను వేసుకుని వాగు దాటడం కష్టంగా మారింది. –లాడే సంజీవ్, రైతు, పడకల్

వాగుపై కొత్తగా కాజ్‌వే నిర్మించాలి



పెద్దమ్మ వాగుపై కాజ్‌వే లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నాం. ఏడాదిన్నర కాలంలో వాగులో నుంచి అటువైపు దాటాలంటే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తోంది. కాజ్‌వే నిర్మాణం కోసం అధికారులకు విన్నవించాం. వాగుపై కొత్తగా కాజ్‌ను నిర్మించి రైతుల ఇబ్బందులు తొలగించాలి. –నందురెడ్డి, రైతు, పడకల్

ఇరిగేషన్ పరిధిలోకి రాదు

పెద్దమ్మ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టడం ఇరిగేషన్ పరిధిలోకి రాదు. బ్రిడ్జిల నిర్మాణం ప్రజల సౌకర్యార్థం పంచాయతీ రాజ్ లేదా రోడ్లు భవనాల శాఖ పరిధి కిందకు వస్తుంది. – సిద్ధార్థ, ఏఈ, ఇరిగేషన్

ఆకులో శివుని రూపం



మోర్తాడ్: శివరాత్రి పర్వదినం సందర్భంగా రావి ఆకులో శివుని రూపంను చెక్కిన కళాకారుడు మోత్కు రాము కృషిని అందరూ అభినందిస్తున్నారు. ఆకులో శివుని రూపం వచ్చేలా మోర్తాడ్‌కు చెందిన కళాకారుడు రాము కొంత భాగం కత్తిరించి ప్రదర్శించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,200	వెండి(కిలో)	1,00,500
22 క్యారెట్స్	82,325	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జాబిలమ్మ నీకు అంత కోపమా -11.00, 1.40, 7.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్-4.30, 10.20
స్క్రీన్-2	ఛావా(హిందీ)-11.00,1.40,4.40, 7.30, 10.20
స్క్రీన్-3	తండేల్(తెలుగు)-1.45, 4.40, 7.30 బాపు(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.15, 4.00, 7.10, 10.20 బాపు(తెలుగు)-1.25
స్క్రీన్-2	ఛావా(హిందీ)-10.00, 7.20, 10.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.20 జాబిలమ్మ నీకు అంత కోపమా -4.30
స్క్రీన్-3	జాబిలమ్మ నీకు అంత కోపమా-10.30 ఛావా(హిందీ)-1.20 తండేల్(తెలుగు)-4.40, 10.20 బాపు(తెలుగు)-7.45
స్క్రీన్ -4	ది డెవిల్స్ చైర్(తెలుగు)-11.30 రామం రాఘవం(తెలుగు)-1.45 ఛావా(హిందీ)-4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40 జాబిలమ్మ నీకు అంత కోపమా-10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-11.15, 6.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-2.15, 9.15
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

ఎత్తిపోయిన టెండర్లు..

- లిఫ్టుల రిపేర్లకు ముందుకురాని కాంట్రాక్టర్లు
- తక్కువ బడ్జెట్‌లో చేయలేమని స్పష్టీకరణ
- టెండర్లు రద్దు చేసిన ఇరిగేషన్ అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్): ఎత్తిపోతల పథకాలకు రాకరాక వచ్చిన నిధులు వెనక్కి వెళ్లాయి. రెండేళ్ల క్రితమే బడ్జెట్ వచ్చినా అధికారులు, పాలకుల సమన్వయం లోపంతో టెండర్లు కాస్త ఎత్తిపోయాయి. కొత్త మోటార్ల కొనుగోలు, ఇతర రిపేర్ల సామగ్రి ధరలు పెరగడంతో ప్రభుత్వం ఇచ్చే నిధులు తమకు చాలవని కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. రేట్లు పెంచితేగాని పనులు చేయలేని స్పష్టం చేశారు. దీంతో చేసేదేమి లేక ఇరిగేషన్ అధికారులు టెండర్లను పూర్తిగా రద్దు చేశారు. డొంకేశ్వర్ మండలంలో నికాల్‌పూర్, మారంపల్లి ఎత్తిపోతల పథకాలు నడవలేని పరిస్థితిలో ఉండడంతో ఆయకట్టు రైతులే చందాలు వేసుకుని మోటార్లను, పైపు లైన్లను, ప్యానల్ బోర్డులు, ట్రాన్స్‌ఫార్మర్లను రిపేర్లు చేసుకుంటున్నారు. కొత్త మోటార్లతో పాటు అంతర్గత మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని రైతులు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి విన్నవించారు. 2023 మార్చిలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నికాల్‌పూర్ లిఫ్ట్‌కు రూ.87.50లక్షలు, మారంపల్లి లిఫ్ట్‌కు రూ.77లక్షలు మంజూరు చేయగా టెండర్లు నిర్వహించడంలో అధికారులు జాప్యం చేశారు. దాదాపు రెండేళ్ల ఆలస్యం కావడంతో పాత ధరలకు పనులు చేసేందుకు గుత్తేదార్లు ముందుకు రాలేదు. కాగా, ఎస్టిమేషన్ ధరల పెంపు కోసం జిల్లా ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర శాఖకు నివేదిస్తామని ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ రెడ్డి 'సాక్షి'కి వెల్లడించారు.

ఆయకట్టు రైతుల్లో నిరాశ...

నికాల్‌పూర్ లిఫ్ట్ కింద నాలుగు గ్రామాలుండగా 2,500 ఎకరాలు ఆయకట్టు ఉంది. అలాగే మారంపల్లి లిఫ్ట్ కింద ఐదు గ్రామాలుండగా, మూడువేల ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. నికాల్‌పూర్, మారంపల్లి లిఫ్టుల్లో మోటార్లు చతికిల పడ్డాయి. మూడింటికి ఒకటి మాత్రమే బాగా పని చేస్తుందని, మిగతావి మొరాయిస్తున్నట్లు రైతులు చెప్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రిపేర్లు చేసుకుని లిఫ్టులను నెట్టుకొచ్చి పంటలకు సాగు నీరును పారిస్తున్నారు.కొత్త మోటార్ల కొనుగోలు, ఇతర రిపేర్లకు నిధులు వచ్చాయని సంతోషంలో ఉన్న రైతులకు టెండర్లు రద్దయిన విషయం తెలియడంతో నిరాశలో కూరుకుపోయారు. యాసంగిలో కూడా మొరాయించే మోటార్లతోనే నీటిని ఎత్తిపోసుకోవాలా అని వాపోతున్నారు. మోటార్లు పూర్తిగా పని చేయకపోతే పంటలకు నీరందక ఎండిపోతాయని రైతులు ఆందోళన నెలకొంది. నాలుగు గ్రామాల పరిధిలో ఉన్న గాదేపల్లి లిఫ్టు పరిస్థితి కూడా దయనీయంగా మారిందని అక్కడి రైతులు పేర్కొంటున్నారు.



నికాల్‌పూర్ లిఫ్ట్ (ఫైల్)

మోడల్ స్కూల్ దరఖాస్తు గడువు పెంపు

బాన్సువాడ రూరల్: తెలంగాణ మోడల్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తు గడువు పెంచినట్లు మండలంలోని కొత్తాబాది మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ కమల్ కిషోర్ బుధవారం తెలిపారు. గతంలో ఫిబ్రవరి 28వరకు ఉన్న గడువును మార్చి 10 వరకు ప్రభుత్వం గడువు పెంచిందన్నారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ సముదాయంలోని శ్రీశ్రీదేవీ భూదేవీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం ప్రధానార్చకులు రాహుల్ త్రిపాఠి ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి మాసంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామి వారి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఆలయ కమిటీ నిర్వాహకులు రావుల బ్రహ్మానందం, నాయుడు అంజనేయులు, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.